# నవ్వుల పందిరి

రచన

కాట్రగడ్డ వెంకట్రావు

స్థాపితం : 1996


## సాహితీ మిత్రులు

కైకలూరు,

కృష్ణాజిల్లా.

# హాస్యపు జల్లు

గబ్బిట దుర్గాప్రసాద్,
ఫ్రిలాన్స్ జర్నలిస్ట్
అధ్యక్షులు : సరసభారతి
ఉయ్యూరు.

శ్రీ కాట్రగడ్డ వెంకటరావు అంటే దాదాపు ముప్ఫైఏళ్ళుగా పామర్రుకు అనధికార ప్రతినిధి. ఏదో విషయం మీద సంపాదకుడికి లేఖలు రాస్తూ, సామాజిక నేపధ్యాన్ని పరామర్శిస్తున్నవాడు. ప్రముఖ దిన, వార పత్రికలలో తన గొంతు వినిపిస్తూ, కనిపించేవాడు. గొప్ప సామాజిక స్పృహ వున్నవాడు. చిన్నవాడైనా, పెద్దమనసున్నవాడు, కష్టపడి పనిచేసి అందులోని స్వారస్యాన్ని అనుభవించేవాడు. కొంతకాలం పత్రికాముఖంగానే పరిచయం వున్నా, అవనిగడ్డలో శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో జరిగిన తెలుగు రచయితల సదస్సులో - అంటే ఇరవై ఏళ్ళ పై మాట - నా ఆప్తమిత్రులు, గురుతుల్యులు, ప్రముఖ కధా రచయిత, సంఘ సేవకులు స్వర్గీయ ఆర్.యస్.కె. మూర్తి గారు వెంకట్రావును నాకు పరిచయం చేశారు. అదే వారి పరిచయం. అప్పటి నుంచి ఉయ్యూరులో మేము నిర్వహిస్తున్న సాహితీ కార్యక్రమాలకు వస్తూ, కవి సమ్మేళనాలలో తనదైన గొంతు వినిపిస్తూ మా అందరికి చేరువయ్యాడు.

కృష్ణాజిల్లా రచయితల సంఘంలో నాకు ఆత్మీయ పరిచయం ఏర్పడిన 10 సంవత్సరాల నుంచి ఆ కార్యక్రమ నిర్వహణలో అతని పాత్రను ప్రత్యక్షంగా చూసి, ఆ వినమ్రతకు, నియమ నిష్టలకు, విధినిర్వహణకు, అంకితభావానికి

# నవ్వుల పందిరి

- కాట్రగడ్డ వెంకట్రావు



ప్రచురణ :

**సాహితీ మిత్రులు**

కైకలూరు

సేల్స్‌మెన్: అదేంటి మేడమ్! మీరు ఇంత త్వరగా చీరను సెలక్ట్ చేయడమా? ఇంతకు ముందెప్పుడూ ఇలా జరగలేదే. కనీసం రెండు మూడు గంటలు... ఓ వంద రకాలైనా చూడాలి కదా!

కాత్యాయిని : ఇది మా అత్తయ్యకు లెండి. ఇప్పుడు నాకు చీరలు చూపించండి.

---

టీచర్ : రోడ్డు మీద ఒకాయన కర్రతో గాడిదను కొడుతుంటే అడ్డుకున్నాను. అంటే నేను చూపించిన గుణం ఏమిటి?

స్టూడెంట్స్ : సోదర ప్రేమ టీచర్!

---

వీరయ్య: డాక్టర్! మీరు వేసిన వేయి రూపాయల బిల్లు చూస్తుంటే నా రక్తం సలసల కాగిపోతుంది.

డాక్టర్ : మీ ముసలి రక్తం అలా కాగిపోయేలా చేసినందుకు మరో వంద రూపాయలు ఎక్స్‌ట్రా ఇవ్వండి.

---

రంగారావు: నిన్ను పెళ్ళిచేసుకున్నా కదా! నేనెంత సన్నాసినో ఇప్పుడు తెలిసి వచ్చింది

రమ్య : అమ్మయ్య ఇప్పటికైనా తెల్సింది

---

డాక్టర్ రాజేంద్ర: గౌరీశంకర్! నీవు ఫీజు కింద ఇచ్చిన చెక్కు బ్యాంక్ నుండి తిరిగివచ్చింది.

గౌరీశంకర్: నాకూ అంతే డాక్టర్ గారూ! నా రోగం మళ్ళీ వచ్చింది.

---

కోమలి : ఏమండీ! మన పక్కింటి అబ్బాయికి లెక్కల్లో 99 మార్కు లొచ్చాయి తెలుసా?

రాము: అవునా! మిగతా ఆ ఒక్క మార్కు ఎక్కడికి పోయినట్టు?

కోమలి: మన అబ్బాయికి వచ్చిందండి.





టీచర్ : రాజూ! 1869లో ఏం జరిగింది?

రాజు: గాంధీగారు పుట్టారు మేడమ్

టీచర్: వెరీగుడ్ మరి 1872లో ఏం జరిగింది?

రాజు : గాంధీగారికి మూడేళ్ళు వచ్చాయి టీచర్

---

శ్యామల : ఏమండీ! ఈ రోజు బజార్లో ఒకడు నన్ను గట్టిగా వాటేసుకోవాలని చూశాడు.

వెంకట్: చెంప పగల గొట్టలేక పోయావా?

శ్యామల : నేరం చేయకుండానే శిక్షించడం తప్పుకదా అని వాటేసుకునే దాకా ఆగి ఆ తర్వాత చెంపమీద కొట్టానులెండి.

---

రాజు: నీలిమా, నీ కళ్ళల్లోకి చూస్తుంటే నా కష్టాలన్నీ మర్చిపోతున్నా

నీలిమా: ఇంకా మన పెళ్ళి కాలేదుగా అప్పుడే కష్టాలేంటి?

---

సోము : నాన్నా! నేను స్కూల్‌కి వెళ్ళను. ఉద్యోగానికి వెళతాను.

విజయలక్ష్మి: యు.కే.జీ. చదివి ఏమి పనిచేస్తావు?

సోము : యల్.కే.జీ. వాళ్ళకి ట్యూషన్ చెబుతాను.

---

బాబూరావు : మొన్న దీపావళి పండుగనాడు మీ ఇంట్లో వస్తువులన్నీ దొంగలు పడి దోచుకుపోయారట. పోలీసు కంప్లైంట్ ఇచ్చారా?

సీతారామయ్య: అల్లుళ్ళ మీద ఎలా ఫిర్యాదు చేయను చెప్పండి? (వాళ్ళే దోచుకు వెళ్ళారు).

---

అజయ్: మా అత్తయ్య చనిపోయింది సార్

బాస్: ఎన్నిసార్లు చనిపోతుంది మీ అత్తయ్య. రెండు నెలల క్రితమేగా మీ అత్తయ్య చనిపోయిందని లీవ్ పెట్టావు

అజయ్ : తర్వాత మళ్ళీ మా మామయ్య పెళ్లిచేసుకున్నాడు సార్. ఇపుడు చనిపోయింది రెండవ భార్య.



టీచర్ : మీ ఊరిలో పుట్టిన ప్రముఖుల పేర్లు చెప్పు ప్రమీలా?

ప్రమీలా : మా ఊరిలో ప్రముఖులు పుట్టరు టీచర్..... అందరూ పిల్లలే పుడతారు.

టీచర్: రాకేష్! స్టాంపులని సేకరించే వారిని ఏమంటారు?

రాకేష్ : ఫిలాటెలిస్ట్ అంటారు టీచర్

టీచర్ : గుడ్! మరి నాణేలను సేకరించేవారిని ఏమంటారు?

రాకేష్ : బెగ్గర్స్ టీచర్!

మొదటి పిచ్చివాడు: నా పిడికిలిలో ఏముంది?

రెండవ పిచ్చివాడు : ఏనుగుంది

మొదటి పిచ్చివాడు : నీకు కనిపించింది అందుకే కనిపెట్టేశావు కదా!



రామారావు: ఏమిటే ఇలా సడన్‌గా మా ఆఫీసుకు వచ్చావు?

కోమలి . మరేం లేదండి... ఇంట్లో మన పనిమనిషి కనపడటం లేదు. మీరు అసలు ఆఫీసులో ఉన్నారో లేదో చూద్దామని వచ్చాను.

మాష్టారు: భారతదేశము నా మాతృ భూమి అని అనమంటే మన మాతృ భూమి అంటావేంటిరా? అందులో వున్నది ఉన్నట్టు చెప్పు.

దేవా: ఇక్కడ ఇంతమంది ఉండగా ఇది నా ఒక్కడిదే అని ఎలా చెప్ప మంటారు సార్?

కొడుకు : నాన్న! ఆ చెరువులో స్నానం చేస్తాను.

తండ్రి: వద్దురా మునిగిపోతావు.

కొడుకు: మునిగిపోను నాన్న! నాకు ఈత కొట్టడం వచ్చు

తండ్రి : ఒకవేళ మునిగిపోయావనుకో ఇంటికొచ్చిన తర్వాత వీపు చీరేస్తాను జాగ్రత్త







జడ్జి : హత్య జరిగిన ప్రదేశానికి నువ్వు ఎంత దూరంలో ఉన్నావు?

గోపాల్: సరిగ్గా పదడుగుల తొమ్మిది అంగుళాలు.

జడ్జి : అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు?

గోపాల్ : మీరు నన్ను ఇలాంటి ప్రశ్నలు అడుగుతారని తెలిసి ముందే కొలిచాను యువరానర్.

రాహుల్ : మా నాన్న ఒకప్పుడు బాగా నల్లగా ఉండేవాడు కానీ ఇప్పుడు తెల్లబడ్డాడు

రామ్: అదెలా సాధ్యం? ఏమైనా క్రీము వాడుతున్నారా?

రాహుల్ : క్రీమూపాడా? ఒకప్పుడు బొగ్గుబావిలో పనిచేస్తే ఇప్పుడేమో పిండిమిల్లులో పనిచేస్తున్నాడు. అదే తేడా!

శ్యామ్: పరాయి స్త్రీలందర్నీ తల్లిలా భావించాలిరా!

వరు: పొరపాటున కూడా భావించను

శ్యామ్: ఎందుకు

వరు: మా నాన్నది అసలే మంచి బుద్ధి కూడా కాదు



టీచర్ : పిల్లలూ! మనం ఏదైనా ఎక్స్ కర్షన్‌కి ట్రైన్‌లో వెళ్లినప్పుడు రైలు కిటికీలోంచి బయటి దృశ్యాలను చూస్తే ఆ రాళ్ళు, చెట్లు, గుట్టలు వెనక్కి పరి గెత్తుతున్నట్లుగా ఉంటాయి కదా! ఎందుకని!

రాము : సాయంత్రమవుతుంది కదా టీచర్. బహుశా తమ తమ ఇళ్ళకి వెళుతూ ఉంటాయేమో?

డాక్టరు : ప్రతిరోజూ నిద్రమాత్రలు వేసుకోకండి. ఆ తరువాత అదే అలవాటుగా మారే అవకాశం ఉంది జాగ్రత్త.

ఆంజనేయులు: ఊరుకోండి సార్, నేనిప్పటికి ఎనిమిదేళ్ళుగా వేసుకుంటు న్నాను. నాకింత వరకు ఆ అలవాటే కాలేదు.

లెక్చరర్ : స్టూడెంట్స్! నేను మీ కొత్త లెక్చరర్ని సబ్జెక్టులో మీకు ఎప్పుడు ఏ సందేహం వచ్చినా నిస్సందేహంగా నన్ను అడగండి. వయసులో నేను మీకు తండ్రిలాంటివాణ్ణి. కాబట్టి మీ వ్యక్తిగత సమస్యలు కూడా నాతో చెప్పుకోవచ్చు.

స్టూడెంట్: డాడీ, సినిమాకెళ్దామంటే స్కూటర్ పాడైపోయింది. మీ స్కూటర్ ఇవ్వరా!



**రాజా :** ఏంటే మల్లీ! దిగులుగా ఉన్నావు?

**మల్లీ :** నా అభిమాన టి.వి. సీరియల్లో హీరోయిన్ చనిపోయినప్పటి నుండి మనసు మనసులో లేదంటే నమ్మండి.

**విజయ్ :** డాడీ! నేను రాత్రి ఒంటి గంట వరకు నా రూమ్‌లో కదల కుండా కూర్చుని చదువుకున్నాను

**సుబ్బయ్య:** రాత్రి ఒంటిగంట వరకు చదివావా? రాత్రి పదిగంటలకు పోయిన కరెంటు రెండు గంటల వరకు రాలేదు కదా?

**విజయ్:** అలాగా! చదువ్వుధ్యాసలో పడి నేనసలు కరెంటుపోయిన విషయుమే పట్టించుకోలేదు.

**తండ్రి :** ఒరేయ్! ప్రసాద్ ఆ పేపర్‌ను తీసుకువచ్చి ఇక్కడ తగలేయ్!

**ప్రసాద్ :** సరే నాన్నా!

**తండ్రి :** అదేంట్రా మంటపెడు తున్నావ్?



**రాకేష్ :** నకిలీ వందరూపాయల నోటేదో, అసలు వందరూపాయల నోటేదో ఎలా గుర్తుపట్టాలో తెలుసా?

**హరీష్ :** తెలియదు?

**రాకేష్ :** వందరూపాయల నోటును మడిచి ఒక సుత్తితోకొట్టు, అప్పుడు నోటు తెరచిచూడు. గాంధీగారి అద్దాలు పగిలిఉన్నాయకో ఇక డౌటు లేదు. అది అసలు నోటే.

**కొండలరావు :** మీ క్లాసులో ఇడియట్స్ ఎవరైనా ఉంటే వెంటనే లేచినిలబడాలి.

**కొండలరావు :** ఎంట్రా దత్తు, క్లాసంతా నిశ్శబ్దంగా కూర్చుంటే నీవ్వు ఒక్కడివే లేచి నిలబడ్డావ్వు.

**దత్తు :** అదేం లేదు సార్. క్లాసి మొత్తానికి మీరొక్కరే నిల్చున్నారని

**బార్‌లో ఓ తాగుబోతు :** "ఎవరైనా నా స్వెట్టరు ఎక్కడుందో చూశారా?"

"ఒంటిమీదే ఉందిగా" చెప్పాడు ఓ వ్యక్తి.

"థాంక్స్ మీరు చెప్పారు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఈ చలిలో వణుక్కుంటూ వెళ్లాల్సి వచ్చేది".







## రాచి రంపాన పెట్టదూ!

"వంటింటిట్లోంచి సీసా పగిలిన శబ్దం విని పించింది. చెల్లాయి పగలగొట్టిందేమో చూడు" వరండాలో పేపరు చదువ్వు తున్న లక్ష్మణరావ్వు అన్నాడు.

"చెల్లాయి కాదు డాడీ. మమ్మియే పగల గొట్టింది" కచ్చితంగా చెప్పింది గాయత్రి.

"నీకెలా తెలుసు? ఆశ్చర్యంగా తన పెద్ద కూతుర్ని అడిగాడు లక్ష్మణరావ్వు.

"చెల్లాయి అయితే అమ్మ అంత కామ్‌గా ఎందుకుంటుంది!"

## అసలు కథ అప్పుడుంటుంది!

పాత గడియారాల కొట్టులో ఒకతను గడియారం కొంటూ, "దీని ధర వంద రూపాయలేనా? ఇందులో మీకొచ్చే లాభమేమిటి?" అనడిగాడు.

"మాకొచ్చే లాభం అమ్మినప్పుడు కాదు. అది తిరిగి రిపేరుకు వచ్చినప్పుడు" తాపీగా అన్నాడు షాపు ఓనరు.

## పాతదేగా!

**మ్యూజియం గార్డ్:** నువ్వు పగలకొట్టింది 500 ఏళ్లనాటి వస్తువ్వు!

**పర్యాటకుడు:** ఇంకా నయం ఇదేదో కొత్త వస్తువనుకొని హడలి చచ్చాననుకో!



"నేను చెప్పిన విషయం ఎవరికీ చెప్పొద్దన్నా అందరికి ఎలా తెలిసింది?" విసుక్కున్నాడు తన స్నేహితుడినో వ్యక్తి.

"ఏమో అదే అర్థం కావడం లేదు. నువ్వు చెప్పినట్లే నేను అందరికీ చెప్పానే" గొణిగాడు రెండో వ్యక్తి.

"త్వరలో నీకు ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. ఉజ్వల భవిష్యత్తు ముందు నీకుంది" అని చెప్పాడు జ్యోతిష్యుడు.

"ముందు పోయిన ఉద్యోగం ఎప్పుడొ స్తుందో చెప్పవయ్యా బాబూ!" అన్నాడా వ్యక్తి కంగారుగా.

"పిల్లలూ ఇప్పటి వరకూ నే చెప్పిన పాఠం విన్నారుగా? దీన్ని బట్టి మీకేం అర్థం అవుతున్నది చెప్పండి" అన్నాడు మాస్టారు.

"సరిగ్గా చదువ్వు చెప్పడం రాని మాస్టారు దగ్గర చదువ్వు నేర్చుకోవడం అంత బుద్ధితక్కువ పని మరొకటి లేదని" ముక్తకంఠంతో చెప్పారు పిల్లలు.

"ఉద్యోగం వచ్చేవరకూ నా గుమ్మం తొక్కావంటే నా మీద ఒట్టే" అన్నాడు తండ్రి కొడుకుతో.

వెంటనే ఆ పుత్రరత్నం వెళ్లిపోతూ "ఉద్యోగం వచ్చిన తరువాత నేను మీ గుమ్మం తొక్కితే ఒట్టు" అన్నాడు.

---

తన క్లైంట్ కొండల్‌రావుతో లాయర్ ఇలా అన్నాడు.... "చూడు కొండల్ రావు, మొన్న ఆదివారం హత్య జరిగిన చోట నువ్వు లేవనీ.... ఇంకో చోట ఉన్నావని నిరూపిస్తే... నీకు శిక్ష తప్పుతుంది".

"నిజమే సార్... ఆ సంగతి నాకూ తెలుసు.... ఆ రాత్రి నేను నా గాళ్ ఫ్రెండ్‌తో విశాఖబీచ్‌లో ఉన్నాను. ఈ మాట చెబితే కోర్టు వదిలేస్తుంది. కానీ, మా ఆవిడ పట్టుకుంటుందే"! చాలా భయంగా అన్నాడు కొండల్‌రావు

---

**ఇది కూడా చందానే!**

కొడుకు : నాన్నా, మా స్కూల్లో స్విమ్మింగ్‌పూల్ కడుతున్నారు. డొనేషన్ అడుగుతున్నారు!

తండ్రి : అయితే ఓ బకెట్ నీళ్లు తీసుకెళ్లు

---

**ఎక్కడికి పోతాయ్ ఆ కళలు!**

చంటి : మీ నాన్నేంట్రా, ఏం మాట్లాడినా గది అంతా తిరుగుతూ మాట్లాతాడేం?

బంటి : మా నాన్న డ్రామా యాక్టర్ లేరా!

---

**క-వి**

శరత్ : అతణ్ణి అందరూ 'కవి' అని పిలుస్తారు. అతను నిజంగా కవేనా?

భరత్ : కాదండీ బాబూ! అతనికి కనపడదు, వినపడదు!

---

**పతియే ప్రత్యక్ష దైవం**

"ఇంట్లో దొంగలుపడి అంతా దోచు కెళ్తుంటే కాలనీ వాళ్ళందర్నీ పిలవక అలా గుడ్లప్పగించి చూస్తావేంటి" భార్యను గదమాయించాడు భాస్కర్ రావు.

"మీరే కదండీ! రాత్రుళ్ళు మౌనవ్రతం చేయమని తాళిబొట్టుమీద ఒట్టేయించు కున్నారు. అందుకే అరవలేదు" తాపీగా చెప్పింది అన్నపూర్ణ తన భర్తతో.





బుల్లెయ్య : అదేంట్రా కాలెందుకు విరిగింది?

సురేష్ : అరటి తొక్క.....?

బుల్లెయ్య : చూసుకోకుండా జారి పడ్డావా?

సురేష్ : నేను కాదు, మా ఆవిడ పడింది. నేను నవ్వానంతే..... నాకీ పరిస్థితి

---

**దొందూ దొందేనన్న మాట**

తండ్రి : ఏమిట్రా స్కూలు నుండి ఇంత లేటుగా వచ్చావు?

కొడుకు : మా టీచర్ నిద్రపో తున్నారు

తండ్రి : ఆయన నిద్రపోతే నీకు లేటెం దుకు?

కొడుకు : ఆయన నిద్రలేచే కదా, నన్ను నిద్రలేపింది.

---

**కాపీయే కదా!**

"నీ రచనలు చదువుతుంటే మనసులో ఆలోచనలు రేకెత్తుతున్నాయి".

"ఏమని?"

"ఇంతకుముందు ఏ పత్రికలో చదివానూ అని!"

---

**అంటే....?**

రమాదేవి : మీ వారిచేత తాగుడు, సిగరెట్లు ఎలా మానిపించావు?

అన్నపూర్ణ : మీ వారిచేత స్నేహం మాన్పించానంతే.

---

**ఇన్‌డైరెక్ట్!**

"అమ్మాయికి అబ్బాయి నచ్చినట్లు లేదు".

"ఎందుకలా అంటున్నారు?"

"లేకపోతే ఏదైనా పాట పాడమని అడి గితే జనగణమన పాడుతుందా?"

---

**అంతేనంటావా?**

"మనదేశంలో వాక్ స్వాతంత్ర్యం ఎక్కువగా ఉంటుంది కదూ?"

"అవును. మనం ఏ విధంగానైనా "వాక్" చేయవచ్చు".

---

**మా టాక్సండి :**

సర్వర్‌ని అడిగాడు సుబ్బారావ్.

"ఏమయ్యా! బిల్లు చివర ఎస్.టి. అని రాసుంది. ఈ హోటల్‌లో సేల్స్ ట్యాక్స్ కూడా ఉందా?"

"అది సేల్స్ ట్యాక్స్ కాదండి. సర్వర్ టిప్".



### పెళ్లే కదా పెద్దగండం!

'ఆ బాలకృష్ణ ఆత్మహత్య చేసుకున్నాడంటే ఆశ్చర్యంగా ఉంది.

"ఆశ్చర్యం దేనికి?"

'అతనికింకా పెళ్లి కాలేదుగా'

### ఇంకెవరు - కుక్కరు!

మహిళా అధ్యక్షురాలు ఉపన్యాసం ఇస్తోంది. 'సోదరీ మణులారా, ఇప్పుడు ఆడది వంటచేయాలంటే ఎంతో కష్టపడాల్సి వస్తోంది. సో, సులభంగా వంటచేయాలంటే ఆడ వాళ్లందరికి ఏం కావాలి?'

'భర్త' అన్నారు మహిళలంతా ముక్త కంఠంతో

### ప్రశాంతతే లేకుండా పోయింది!

'పక్కవీధిలో ఉండే అమ్మాయిని పెళ్లి చేసుకోవడం తప్పిపోయిందిరా!'

'మాటిమాటికి పుట్టింటికెళుతోందా ఏమ్'

'వెళుతోంది కానీ వెంటనే తిరిగొస్తోంది'



### అందుకని!

శీను : ఏంట్రా, నీకు కాండక్ట్‌లోనేమో 'డి' గ్రేడు, కర్టెసీ లోనేమో 'ఎ' గ్రేడు, అదెలా?

జాను : ఎవరినైనా చితకబాదాక, నేను సారీ చెప్పేస్తానుగా!

### సస్పెన్స్

వెంకట్ : క్రైమ్ స్టోరీ రైటర్ని పార్ట్‌నర్‌గా పెట్టి వ్యాపారం మొదలెట్టావుగా, ఎలా ఉందిప్పుడు?

సురేష్ : నాకే తెలియడం లేదు, ఏమడిగినా సస్పెన్స్ అంటున్నాడు!

### పీడ విగరడైపోద్ది!

వీరయ్య : నాకు ప్రతి వస్తువూ రెండులా కనిపిస్తున్నాయి!

డాక్టర్ : ఒక కన్ను మూసుకొని చూడండి!

### విడ్డూరం!

స్టూడెంట్ : మీరు దిద్దిన పేపర్లో ఏం రాశారో అర్థం కావడం లేదు టీచర్!

టీచర్ : అక్షరాలు అర్థమయ్యేలా గుండ్రంగా రాయమని రాశాను. అర్థం కాలేదా!







### ఓహో!

నళిని : వెయ్యి రూపాయలు పెట్టి పట్టుచీర కొన్నావ్. కానీ ఈ నిద్ర మాత్రలు దేనికి?

ప్రియ : నేను పట్టుచీర కొన్నానని తెలిస్తే మా ఆయనకు నిద్రపట్టదు మరి.

### అదీ సంగతి

"ఈ రోజు నా ముందు నడుస్తున్న ఒకతను పర్సు కిందపడిపోయింది. నేను ఆ పర్సు తీసుకుని ఆయనకు ఇచ్చేశాను. దీనివల్ల నీకేం అర్థమైంది? భార్యను అడిగాడు కొండలరావు.

"ఆ పర్సులో డబ్బులు లేవని" చెప్పింది అన్నపూర్ణ.

### నీ తెలివి తగలెట్ట!

"ఈ రోజు నా ముందు నడుస్తున్న ఒకతను పర్సు కిందపడిపోయింది. నేను ఆ పర్సు తీసుకుని ఆయనకు ఇచ్చేశాను. దీనివల్ల నీకేం అర్థమైంది? భార్యను అడిగాడు కొండలరావు.

"ఆ పర్సులో డబ్బులు లేవని" చెప్పింది అన్నపూర్ణ.



### అయితే నేను కాదా?

"నువ్వు ఈ హత్య చేతడానికి కారణం తాగుడేనని ఇప్పటికైనా అర్థమైందా?" జడ్జిగారు ప్రశ్నించారు బోనులో ముద్దాయిని.

"హమ్మయ్య! ఈ హత్యకు కారణం నేనేనని ఒప్పుకోవాలని హడలి చస్తున్నాను నిట్టూర్చాడు ముద్దాయి.

### రెండు కారణాలు!

"ఏ వస్తువు కొనాలన్నా మా ఆవిడ రెండు కారణాలు చూపిస్తుందిరా" అన్నాడు సురేష్.

"ఏమిటవి?" అనడిగాడు మారుతి.

"పక్కింటి వాళ్ల దగ్గర ఉన్నాయి కనుక మనం కూడా కొనితీరాల్సిందేనని కొన్నింటిని చూపిస్తుంది. వాళ్ల దగ్గర లేవు గనుక మనం కొంటే గొప్పగా ఉంటుందని మిగతావి కొనిపిస్తుంది" అన్నాడు సురేష్.

### తండ్రికి తగిన....

వినయ్ : అందరూ బర్త్‌డేకి చాక్లెట్ ఇస్తే నువ్వేంట్రా విక్స్ బిళ్లలు పంతుతున్నావ్!

నవీన్ : మాకు మెడికల్ షాపుంది కదా!



**భలే తేడా!**

టీచర్ : పులికి, మేకకి తేడా ఏంటి?

విద్యార్థి : మొదటిది క్రూర జంతువు రెండోది కూర జంతువు.

**అదే వైద్యం**

"కడుపునొప్పి అంటున్నావుగా! పద ఆసుపత్రికి వెళ్దాం" అంది బామ్మ మనవడితో.

"వద్దు నానమ్మా! ఇవాళ స్కూల్ మానేసి రెస్ట్ తీసుకుంటే అదే తగ్గిపోతుంది" చెప్పాడు దత్తు.

**ఆయన హుషారు**

ఒక అపార్ట్‌మెంట్ నిర్మాణం జరుగుతోంది. కూలీలు ఇటుకలు మోస్తున్నారు. ఒక్కొక్క కూలీ తొమ్మిది ఇటుకల చొప్పున తీసుకు వెళ్తుండగా ఒక కూలీ మాత్రం నాలుగే తీసుకెళ్తున్నాడు. అది గమనించిన యజమాని ఆ కూలీని పిలిచాడు.

"అందరూ తొమ్మిదేసి ఇటుకలు మోస్తుంటే, నువ్వు నాలుగే తీసుకెళ్తున్నావేంటి" కోపంగా అడిగాడు.

"ఆళ్లందరికీ బద్ధకం అయ్యగారూ! ఎక్కువసార్లు తిరగాల్సివస్తుందని



**ఎత్తేస్తా!**

ఒక వ్యక్తి పెద్ద డిపార్ట్‌మెంట్ స్టోర్‌కి వెళ్ళి అక్కడున్న ప్రతి వస్తువును పరిశీలించి దాని రేటు చూసి పెట్టేస్తున్నాడు. అది గమనించిన సేల్స్ మాన్ "మీకు ఏ వస్తువు కావాలి"? అన్నాడు.

"అవకాశం కోసం చూస్తున్నాను" అన్నాడా వ్యక్తి సీరియస్‌గా

**కౌంటర్**

తండ్రి : సైకిలంత బరువు లేవు, నీకు సైకిల్ కావాలట్రా?

కొడుకు : మరి నీకు కారుందిగా, నువ్వు కారంత బరువున్నావేంటి?

**ఎగ్గొట్టా!**

ఒక పార్టీలో గోపాల్, ప్రకాష్ కలుసుకున్నారు. అందులో గోపాల్ వేసుకొచ్చిన డ్రస్ చూసి ప్రకాష్ "నీ సూట్ చాలా బాగుంది. ఎక్కడ కుట్టించావు?" అనడిగాడు.

'ఆ టైలర్ అడ్రస్ కావాలా? తప్పకుండా ఇస్తాను. కానీ నా అడ్రస్ ఆ టైలర్‌కి మాత్రం చెప్పకు' అన్నాడు గోపాల్







శ్రీను : అదేంటి సార్! మన కంపెనీ వాచీకి మూడేళ్ళ గ్యారెంటీ అని చీటీ రాసిచ్చారు. అది ఏడాది కన్నా ఎక్కువ పనిచేయదు కదా!

రాజు : నేను రాసిచ్చిన ఆ కాగితం కూడా చెత్తదే! ఆ కాగితం ఆర్నెల్ల కంటే ఎక్కువ కాలం ఉండదు.

బిచ్చగాడు : గుడ్డివాడిని బాబూ! ఒక రూపాయి ధర్మం చేయ్యండి

పెద్ద మనిషి : నీకు ఒక కన్ను పూర్తిగా కనిపిస్తోందిగా?

బిచ్చగాడు : అయితే అర్థరూపాయి దానం చెయ్యండి బాబు!

**ప్రేమ?**

"పెళ్ళైన కొత్తలో నా భార్య ఫిడేలు, వీణ వాయించేది. పిల్లలు పుట్టాక సంగీతం ఆపేసింది" చెప్పాడు బాలాజీ.

"అవును మరి పిల్లలమీద తల్లి ప్రేమ అలాంటిది" అన్నాడు స్నేహితుడు.



**కలిసి అడుక్కుందాం!**

"అయ్యా! ధర్మం చెయ్యండి బాబూ!"

"లేదుపోవయ్యా!"

"కొంచెం అన్నం పెట్టించండి బాబూ!"

"లేదు పోవయ్యా!"

"ఒక పాత చొక్కా ఉంటే ఇవ్వండి బాబూ!"

"లేదు వెళ్లవయ్యా"

"అయితే రండి. ఇద్దరం కలిసి అడుక్కుందాం!

**యుద్ధం**

"మూడవ ప్రపంచయుద్ధం ఎప్పుడు వస్తుంది?" అడిగింది జ్యోతి అప్పుడే ఆఫీస్ నుండి ఇంటికి వచ్చిన భర్తని.

"నేను నా నెలజీతం నీకు ఇవ్వని రోజు" ఠక్కున చెప్పాడు మారుతి.

**గొడవ**

టీచర్ : ఒక లీటర్ పాలకు ఒక లీటర్ నీళ్లు కలిపితే మొత్తం ఎన్ని లీటర్లు అవుతుంది?

విద్యార్థిని : అదేమో తెలియదు టీచర్ కానీ పెద్ద గొడవ మాత్రం అవుతుంది.



### షరతు:

"ఏమండీ! మన పక్కింటి పిన్నిగారు షాపింగ్‌కు కాస్త తోడు రమ్మంది వెళ్లిరానా?" ఎంతో వినయంగా అడిగింది జ్యోతి తన భర్తని.

"ఓ!అలాగే వెళ్లు కాని ఓ షరతు"

"ఏమిటది?" అంది జ్యోతి

"నీవు అక్కడ చూసిన వస్తువులు చూసినట్లుగా మరిచిపోవాలి" చెప్పాడు భర్త.

### నమ్మక......

"పేకాట ఆడటం మానేశానన్నావు. మళ్లీ ఆడుతున్నావేం?" అడిగాడు శ్రీధర్.

"నేను పేకాట మానేశానంటే ఎవరూ నమ్మడం లేదు. అందుకని తిరిగి మొదలుపెట్టాను" చెప్పాడు ప్రసాద్.

### లీజర్ లీజరే!

"మారుతి కాఫీ హోటల్‌కు వెళ్లాడు.

సర్వర్ : ఏం కావాలి సార్!

మారుతి : ఏం వద్దు, నాకు ఆకలిగా లేదు.

సర్వర్ : అయితే మరిక్కడికెందు కొచ్చారు?

మారుతి : ఇది నా భోజన సమయం కాబట్టి!



### వార్నీ

శివాజీకి బజారులో ఓ మనిషి తారస పడ్డాడు.

"ఓరేయ్ ధర్మారావ్! లడ్డూలా ఉండే వాడివి బక్కచిక్కిపోయావేమిటిరా? చక్కటి జుట్టుండేది. తలంతా మైదానం అయింది" అన్నాడు శివాజీ

"నా పేరు ధర్మారావు కాదు, సూర్యారావు"

"ఏంటి నువ్వు పేరు మార్చేసు కున్నావా?"

### దొందూ దొందే

అప్పుడే క్లబ్బులోంచి తూలుతూ బయటకు వచ్చాడు బాలకృష్ణ. దారిన పోయే వ్యక్తి కోపంగా "ఈ పరిస్థితుల్లో మీ నాన్నగారు చూస్తే ఏమంటారు?" అనడిగాడు.

"ఏమంటారు. నేను కనిపించానని మీ అమ్మకు చెప్పద్దు అంటారు" అన్నాడు బాలకృష్ణ.

### నల్ల-తెల్ల

ఒక విదేశీయుడు ఇండియా వచ్చి, "ఇక్కడ అన్నీ నల్ల గాడిదలే ఉన్నాయే?" అన్నాడు గైడ్‌తో.

"అప్పుడప్పుడూ తెల్ల గాడిదలు కూడా వస్తుంటాయిలే" తాపీగా అన్నాడు గైడ్.







### నువ్వు లేకుంటేనా!

భార్య : ఏమండీ ఓ మాట అడగనా?

భర్త : అడుగు

భార్య : మీరు రోడ్డుమీద వెళుతున్నారు. ఓ అందమైన ఆడపిల్ల మిమ్మల్ని చూసి నవ్వింది. అప్పుడు మీరేం చెస్తారు?

భర్త : క్లియర్‌గా లేదు ప్రశ్న.

భార్య : ఎందుకు లేదు?

భర్త : అప్పుడు నువ్వెక్కడున్నావో చెప్పాలి

### ఎప్పుడూ పైచేయి

"రాత్రి నాకో కల వచ్చింది?""

"ఏమిటది?"

"నాకోసం మా ఆవిడ, ఇలియానా పోట్లాడుకున్నారు"

"చివరికి ఏమైంది?"

"మా ఆవిడే గెలిచింది.



### ఎంగేజ్‌మెంట్ కేన్సిల్!

పెద్ద పారిశ్రామికవేత్త తన సెక్రటరీతో అన్నాడు "ఏమయ్యా నాకు కాస్త విశ్రాంతి కావాలి. ఓ రెండు నెలలు నా ఎంగేజ్‌మెంట్లన్నీ క్యాన్సిల్ చేసెయ్యమని చెప్పాను. చేశావా?"

"చేశానండి. కానీ ఆ మాధురి అనే ఆవిడకు కోపం వచ్చింది. వచ్చేనెల తొమ్మిదవ తేదీన ఆమెకు మీతో పెళ్లి కావలసి ఉంది.

### జాగ్రత్త!

"సార్! ఇక్కడొక హత్య జరిగింది. మీరు వెంటనే రావాలి" పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌చేసి చెప్పాడు ఓ అజ్ఞాత వ్యక్తి.

"వెంటనే వస్తున్నాను. ఈలోగా నువ్వు ఏం చేస్తావంటే..." చెప్పబోయాడు ఇన్‌స్పెక్టర్.

"నా వేలిముద్రలు చెరిపేసి చల్లగా జారుకుంటాను"తాపీగా చెప్పాడతను



**అదే ఇది!**

**కొండలరావు** : నాన్నగారేం చేస్తున్నారు బాబూ?

**ధర్మారావు** : డిన్నర్ చేస్తున్నారంకుల్

**కొండలరావు** : తప్పు. అలా అన కూడదు. మధ్యాహ్నం తినేది లంచ్. రాత్రిపూట అయితే డిన్నర్ అనాలి. తెల్సిందా?

**ధర్మారావు** : మరిప్పుడు మా తింటున్నది రాత్రి మిగిలిన అన్నమే కదా.

**తిరిగిరాని ఆనందం.....**

"అరే! ఈ ఫోటో మా వారి పెళ్ళికి ముందు ఫోటో. అది ఎలా కనిపెట్టావు?" ఆశ్చర్యంగా అడిగింది రమాదేవి.

"ఈ ఫోటోలో మీవారు నవ్వుతూ ఆనందంగా ఉన్నారులే అందుకని" తన మనసులో మాట చెప్పింది నీరజ.

**టికెట్ కలెక్టర్** : "మీ టికెట్ తిరుపతి కండి. కానీ మీరు హైదరాబాద్ వెళుతున్నారు? మీ దారి ఇది కాదు కదండి?

**శేఖర్** : దారి నాకు చెబుతావేంటయ్యా డ్రైవర్‌కి చెప్పు



**జయంత్** : డాడీ! హిమాలయాలు ఎక్కడ ఉన్నాయి.

**మారుతి** : ఏమోరా! మీ అమ్మను అడిగిరా. ఏది ఎక్కడ పెడుతుందో అర్థమై చావదు.

**మాధురి** : నిన్న ఆ సుబ్బలక్ష్మి నాతో గంటసేపు మాట్లాడి చివరికి నన్ను వట్టి తిక్కలిది, మూర్ఖురాలు అంది.

**కోమలి** : అది గ్రహించడానికి ఆవిడగారికి అంతసేపు పట్టిందా?

**టీచర్** : సరదాకోసం కొందరు కుక్కలను, పిల్లలను, పావురాలను పెంచుతారు. మరి మీ ఇంట్లో వాళ్లు ఏం పెంచుతారు?

**ప్రసాద్** : మా నాన్న మీసాలు, మా తాతయ్య గడ్డం, మా అక్క గోళ్ళు, మా అన్నయ్య జులపాలు పెంచుతున్నారండి!

**లక్ష్మి** : కుమారి! నీ ప్రోగ్రెస్ కార్డ్ ఏదమ్మా?

**కుమారి** : అవధాని అంకుల్ తీసుకున్నారమ్మా! వాళ్ళ అమ్మాయికి నా మార్కులు చూపించి భయపెడతారంట?







**భాస్కర్** : చల్లని సాయంత్రం, ఎవరూ లేని ఏకాంతం, సన్నగా మొదలైన వర్షం. ఇప్పుడు నీకు ఏమనిపిస్తుంది?

**రాగిణి** : మేడమీద ఆరేసిన వడియాలు తడుస్తాయని భయమేస్తుంది భాస్కర్.

**బాలాజీ** : బాబాయ్! నాలో పరివర్తన వచ్చింది. దొంగతనాలు, హత్యలు, మానభంగాలు మానేశాను.

**నరసింహరావ్** : చాలామంచిది. మరైతే ఇప్పుడు ఏం చేస్తున్నావు?

**బాలాజీ** : ప్రైవేట్ టీవీ ఛానల్స్‌కు నేరాలు, ఘోరాలు, నమ్మలేని నిజాలు, హత్యలు- ఆత్మహత్యలు కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నాను బాబాయ్.

**భర్త** : ఏమే ఈ రోజు ఏం కూర వండావ్?

**భార్య** : విషం

**భర్త** : నువ్వు తినేసి పడుకో, నేను ఆఫీసు నుండి రావడం లేటవుతుంది.



**సౌజన్య** : ఏమండోయ్! పక్కింటావిడ కట్టుకున్న చీరచూశారా? ఎంత బాగుందో?

**రంగారావు** : చూడటమేమిటే పిచ్చి మొహమా? అది నేనే కొన్నాను.

**ప్రొప్రయిటర్** : ఆ మెజీషియన్‌ని మన హోటల్‌కి ఎందుకు రానిచ్చారు?

**సర్వర్** : ఏమైంది సార్?

**ప్రొప్రయిటర్** : భోజనం చేసి డబ్బులివ్వకుండా మాయమయ్యాడు తెలుసా?

**మురళి** : ఒరేయ్! మా తాత చనిపోతూ మా కోసం 10 లక్షలు వదిలేసిపోయాడ్రా?

**బాలకృష్ణ** : మా తాత కూడా పోతూ పోతూ మా కోసం 30 లక్షలు వదిలేశాడు తెలుసా?

**ప్రసాద్** : పోండ్రా! అదేం గొప్ప, మా తాతగారైతే ఈ ప్రపంచాన్నే వదిలేసి వెళ్లిపోయాడు తెలుసా?



కష్టమర్ : కుక్క బిస్కెట్లు ఇవ్వండి.

సేల్స్‌మెన్ : తింటారా? పార్శిల్ ఇవ్వమంటారా?

---

టీచర్ : గాయిత్రి! పిసినారి అంటే ఎవరు?

గాయిత్రి : వాడిల్లు కాలిపోతుంటే కూడా ఫైర్ స్టేషన్‌కి మిసెడ్ కాల్ ఇచ్చేవాడిని పిసినారి అంటారు.

---

రఘు : డాడీ పదకొండు తొమ్ము దులు ఎంత?

వెంకట్ : ఏడవ తరగతికి వచ్చావు. ఆ మాత్రం తెలియదా? పనికిమాలిన వెధవ. వెళ్ళి మీ అమ్మను అడిగి క్యాలిక్యులేటర్ పట్టుకురా ఫో చెబుతాను.

---

టీచర్ : ఇతరులు చేయలేని పని నువ్వు చేయగలవా?

వేణు : చేయగలను సార్! నా చేతి రాత నాకు తప్ప ఎవరికీ అర్థం కాదు. నేను ఒక్కడినే చదవగలను.

---



ప్రసాద్ : నాన్నా! ఈ రోజు పదో తరగతి పరీక్షాఫలితాలొచ్చాయి. నన్ను దీవించండి.

సుబ్రహ్మణ్యం : హమ్మయ్య! నాలుగో సారయినా పాసయ్యావన్న మాట.

ప్రసాద్ : అది కాదు నాన్నా. కనీసం వచ్చేఏడాదన్నా పాసవ్వాలని.

---

బిచ్చగాడు : అమ్మగారు కూరల్లో ఉప్పు, కారం కొంచెం తగ్గించండమ్మా డాక్టర్ గారు నాకు బి.పి. పెరిగిందన్నారు

నీరజ : ఆ మాటలు మీ అయ్యగారికి వినబడేటట్లు చెప్పు. వంట చేసేది ఆయనే మరి.

---

నాగరాజు : ఏమేవ్! రేపు జరిగే పోటీలో నేను కప్పు గెలవడం ఖాయం.

కృష్ణవేణి: అన్ని కప్పులే గెలిస్తే ఎలా? ఇల్లంతా కప్పులతోనే నిండిపోయింది. ఈసారి సాసర్ గెలవండి.







మాస్టార్ : ఓరేయ్ సంజయ్! చిన్నప్పుడు కాపీ కొట్టి పరీక్షలు రాసే వాడివి. ఇప్పుడు ఏం చేస్తున్నావురా?

సంజయ్ : ఇప్పుడు డబ్బింగ్ సినిమాలు తీస్తున్నాను మాస్టారూ!

---

నరేంద్ర : మీ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగిందట కదా! ఇంతకీ మీ ఫ్యాక్టరీలో ఏం తయారు చేస్తారు?

హిమరాజు : ఫైర్ ప్రూఫ్ వస్తువులు.

---

డాక్టర్ : ఇదేంటి! ఇలా లావు అయ్యావు. రోజుకు ఎన్ని చపాతీలు తింటున్నావు?

సోమయ్య : ఇరవై నాలుగు తింటున్నాను.

డాక్టర్ : అదేంటి నేను రెండే చపాతీలు తినమన్నానుగా

సోమయ్య : ఇంకో ఇరవై మూడు మంది డాక్టర్ల సలహాలు అడిగాను. వాళ్లు అలాగే రెండు చపాతీలు తినమన్నారు. మొత్తం ఇరవై నాలుగు చపాతీలు.

---



కమల : అమ్మా! మా ఆయనకు కోపం వస్తే తలవంచుకుని దొడ్లోకి వెళ్ళిపోతారు.

గోపమ్మ : ఎంత అదృష్టవంతురాలివమ్మా. నా చిన్నల్లుడు నిజంగా బంగారం.

కమల : నా తలకాయ అదృష్టం. తిరగి కాసేపటికి చింతబరిగె పట్టుకుని తలుపువేసి లోపలికి వచ్చి చితక్కొడతాడు.

---

సుందరం : ఏంటయ్యా! రేడియో అమ్మకంలో ఇంత మోసం చేస్తారా?

షాపు ఓనర్ : లేదుసార్, మిమ్మల్ని మోసం చేయలేదు. మీరడిగిన మేడిన్ జపాన్ రేడియోనే ఇచ్చాం.

సుందరం : అదేమరి, లేబుల్ మీద మేడిన్ జపాన్ అని ఉంది. నోరు విప్పితే మాత్రం "దిస్ ఈజ్ ఆలిండియా రేడియో" అంటోంది



కోమలి : అగ్గిపెట్టెను పొదుపుగా వాడమని మా ఆయన కోప్పడ్డారు. ఇపుడు కేవలం ఒక పుల్లే వాడుతున్నా

గోపమ్మ : ఒక్కటేనా? అదెలా సాధ్యం?

కోమలి : ఏముంది! ప్రొద్దున వెలిగించిన గ్యాస్‌స్టవ్‌ని రాత్రి వరకు కట్టడం లేదు.

నారాయణ: నిన్న రాత్రి నా కలలో పక్కింటి సురేఖ కనిపించింది.

రేవతి : ఆమె ఒక్కతే వచ్చింది కదండి?

నారాయణ : ఆ విషయం నీకెలా తెలుసు?

రేవతి: ఆవిడ భర్త నిన్న నా కలలోకి వచ్చాడు మరి.

కొండలరావు : ఇంకా ఎన్నాళ్ళు ఉంటాడు మీనాన్న పానకంలో పుడక లాగా, వచ్చివారమైనా కదలడం లేదు. కొత్తగా పెళ్ళైన వాళ్ళమన్న ఆలోచన లేదు?

సుందరి : పాపం ఆయననేమి అనకండి. ఓ నెలరోజులుండి మీకు వంట నేర్పించి రమ్మని చెప్పింది మా అమ్మ.



తండ్రి: ఒరేయ్! ప్రసాద్ ఆ పేపర్‌ను తీసుకు వచ్చి ఇక్కడ తగలేయ్!

ప్రసాద్ : సరేనాన్నా!

తండ్రి : అదేంట్రా మంటపెడు తున్నావ్

ప్రసాద్: నువ్వే కదా నాన్న! ఇక్కడ తగలేయ్ అన్నావ్!

జగన్: సన్మానసభ అని కరపత్రాలు ప్రకటించి పేపరులో సంతాప సభ బాగా జరిగింది అని వార్త ఇచ్చా రెందుకు?

గగన్ : మొదట సన్మానమే చేద్దామనుకున్నాము. మేము వేసే రూపాయల దండచూసి ఆ అర్భక మేధావి షాక్‌తో హరీ అన్నాడు!

రాము : నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. అంగీకరిస్తే పెళ్ళికూడా చేసుకోవాలనుకుంటున్నాను.

రమాదేవి: ఆ విషయం మా ఇంటికి వచ్చి మాట్లాడండి.

రాము : మీ నాన్నగారితోనా, మీ అన్నయ్యతోనా?

రమాదేవి : కాదు, మా ఆయనతో!!







సతీష్ : ఒరే రాజూ! మీ నాన్నని హాస్పటల్‌కి తీసుకువెళ్తారెందుకు?

రాజు : మా నాన్న తలమీద దోముంటే నా క్రికెట్ బ్యాట్‌తో దాన్ని చంపాలని ఒకటేశారా?

టీచర్ : గాడిదలు అడవుల్లో ఎందుకు ఉండవు?

ప్రశాంత్: ఈ ప్రశ్న నన్ను కాకుండా ఏ గాడిదనైనా అడిగితే బాగుం టుందేమో!

టీచర్ : అయితే సరే! ప్రశాంత్! ఇపుడు చెప్పు జవాబు ఏమిటో!

టీచర్ : నీకు మీ అమ్మ పది రూపాయలు ఇచ్చి అందులో సగం చెల్లికి ఇమ్మంటే ఎంతిస్తావ్?

రాము : రెండు రూపాయలు టీచర్

టీచర్: నీకు లెక్కలు రావా?

రాము : నాకొచ్చు. మా చెల్లెకి రావుగా టీచర్.



గీతాశ్రీ: డాడీ! నీవు కూడా ఈజిప్టు వెళ్ళివచ్చావు కదూ?

తండ్రి: లేదురా కన్నా! నేనెందుకు వెళ్లాను నాకేం పని?

గీతాశ్రీ : మరి ఈ మమ్మీని ఎక్కడ్నుంచి తెచ్చావు?

సాంబశివరావు: మా ఊళ్ళో ఎంత చలి అంటే పన్నెండు దుప్పట్లు కప్పుకుంటేగానీ వేడి పుట్టదు.

వల్లభరావు : ఓస్ అంతేనా! మా ఊళ్లో ఎంత చలి అంటే ఆవులు ఇలా పాలు ఇస్తాయో లేదో అవి అలా గడ్డకట్టుకుపోయాయి ఐస్‌క్రీమ్‌లా మారతాయి.

హైమావతి : ఏమండీ రమాదేవి గారూ, ఈ కుటుంబ సమస్యలతో వేగడం నావల్లకాదు గాని ఓ గుక్కెడు విషం ఇచ్చి పుణ్యం కట్టుకోండి....

రమాదేవి : అలాగేనమ్మా దానికేం భాగ్యం. ఇరుగు పొరుగు అన్నాక ఒకరికొకరు ఆ మాత్రం సహాయపడక పోతే ఎలా?



రాజు : మన పెళ్ళికి మా ఇంట్లో చస్తే ఒప్పుకోరు!

సంధ్య : మా ఇంట్లో కూడా అంతే. అయితే ఏం చేద్దాం.

రాజు : పారిపోదాం

సంధ్య : ఎక్కడికి?

రాజు : నువ్వు మీ ఇంటికి, నేను మా యింటికి.

తెలుగు మాస్టారు : మీకు బోర్‌గా ఉన్నట్టుంది. మూడ్ మార్చడానికి జోక్ చెప్పమంటారా?

విద్యార్థి : వద్దుసార్, దానికంటే తెలుగు పాఠమే నయం.

న్యాయమూర్తి : నాలుగేళ్ళలో చని పోయేలా వున్నారు. పెళ్ళయి యాభై ఏళ్ళు కాపురం చేసిన తరువాత ఇప్పుడు భార్యకు విడాకులివ్వాలను కుంటున్నారా?

నారాయణమూర్తి : చనిపోయే ముందైనా కాస్త ప్రశాంతంగా చద్దామని!!



పేషెంట్ : డాక్టర్ నాకు చాలా పెద్ద ప్రాబ్లమ్ ఉంది. నేను ఇప్పుడు ఏం చెప్పానో ఇప్పుడే గుర్తుండదు.

డాక్టర్ : ఈ ప్రాబ్లమ్ మొదటిసారి ఎప్పుడు గుర్తించారు?

పేషెంట్ : ఏ ప్రాబ్లమ్ డాక్టర్?

పురుషోత్తమ్ : మీరు తీసిన పౌరాణిక చిత్రానికి సెన్సార్ వాళ్ళు 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారా? అదేంట్రా?

నరసింహ : అవును! ద్రౌపది వస్త్రా పహరణం సీను కొంచెం సహజంగా తీశాంలెండి.

సురేష్ : మీ కంపెనీలో వివాహితు లకు మాత్రమే ఉద్యోగాలిస్తారు. ఎందుకని?

శ్రీనివాస్ : ఏమీ లేదు. వాళ్ళైతే అంతకుముందే తిట్లు చివాట్లకు బాగా అలవాటుపడి ఉంటారని

శ్రీనాథ్ : కష్టాలొచ్చినప్పుడే ఒకరి కొకరు సాయం చేసుకోవాలి?

నవీన్ : మా ఆవిడ హాస్పిటల్‌లో ఉంది. ఓ రెండు వేలు ఇవ్వరా?







శ్యామల : మీరు ఇంతకు ముందు లాగానే ఇప్పటికీ ప్రతిరోజూ పోట్లాడు కుంటున్నారా?

పద్మ : అసలా ప్రసక్తే లేదు.

శ్యామల : ఇంతమార్పు ఎలా వచ్చిందే

పద్మ : ఆయన పోయారుగా

డాక్టర్ : మీ కుడిచెవి ఎలా కాలింది?

నరేష్ : షర్ట్ ఇస్త్రీ చేస్తుంటే సెల్‌ఫోన్ రింగ్ అయింది. పరధ్యానంలో చేతిలో వున్న ఐరన్‌బాక్స్ చెవి దగ్గర పెట్టుకున్నాను. అంతే చెవి ఇలా మాడి పోయింది.

పురుషోత్తమ్ : బాబూ, మీ నాన్న ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్నారా? టి.డీపీలో ఉన్నారా? ప్రజారాజ్యంలో ఉన్నారా?

జగన్ : ప్రస్తుతమైతే బాత్‌రూమ్‌లో ఉన్నారండి.

సుబ్రహ్మణ్యం : నువ్వు గదిలో ఉన్నట్టు, ఒక్కసారిగా దానికి నిప్పంటు కుని తగలబడుతున్నట్లు ఊహించుకో అప్పుడు నువ్వు ఏం చేస్తావురా వంశీ.

వంశీ : ఊహించుకోవడం ఆపేస్తాను.



రమాదేవి : నేను హఠాత్తుగా చనిపోతే ఏం చేస్తారు?

ప్రసాద్ : నేనూ చచ్చిపోతా.....

రమాదేవి : ఛ! ఛ! ఎందుకలా...?

ప్రసాద్ : నాకసలే హార్ట్ ప్రాబ్లమ్ ఉంది కదా. అంత ఆనందాన్ని తట్టుకోవద్దూ.

ప్రకాష్ : నీ క్రింది పన్ను ఎలా ఊడింది?

నరేష్ : కోడికూర తిన్నందుకు?

ప్రకాష్ : కోడికూర తింటే పన్ను ఊడుతుందా?

నరేష్ : నేను తిన్నది మా పక్కింటి వాళ్ళ కోడిని. వాళ్ళు కొట్టిన దెబ్బలకు పన్ను ఊడింది.

బాలాజీ : నాకు ఆత్మహత్య చేసుకో వాలనిపిస్తుందిరా

శ్రీనివాస్ : ఈనెల ఇరవై ఆరు వరకు ఆగరా ప్లీజ్

బాలాజీ : ఎందుకు?

శ్రీనివాస్ : ఆరోజు నా పెళ్ళి కదరా.. గిఫ్ట్ ఇవ్వాలా?

తండ్రి : నా చిన్నప్పుడు నేను చిత్తు కాగితాలు ఏరుకుని, కష్టపడి ఇప్పుడు లక్షాధికారినయ్యాను.

కుమారుడు : చాలామంచి పనిచేశావ్ నాన్నా, లేకపోతే ఆపని ఇప్పుడు నేను చేయాల్సి వచ్చేది.

---

ప్రొ. కొండలరావు: మన దేశంలో ప్రతి పది సెకన్లకు ఒక మహిళ శిశువునుకంటుంది. అందువలన మన దేశ జనాభా పెరుగుతూ ఉంటుంది.

దేవదత్త: సార్! ఆ మహిళ ఎవరో కనిపెట్టి పిల్లలను కనకుండా చేస్తే సరి జనాభా పెరుగుదల ఆగిపోతుంది.

---

పెద్దమనిషి: మీ ఇంట్లో నలుగురు పిల్లలున్నారు కదూ!

పిల్లలు : అవునండి

పెద్ద మనిషి: మీలో ఎవరు మీ అమ్మ మాట వింటారు.

పిల్లలు: మా నాన్న ఒక్కడే

---

గోపమ్మ : ఏమయ్యా! మా అమ్మాయిని అమాయకురాలిని చేసి, పెళ్లి కాకుండానే తల్లిని చేస్తావా?

రంగారావు : చాల్లేండి! నాకు మాత్రం పెళ్లైందా ఏమిటి?

---

భక్తుడు : నాకు బాధ ఇవ్వు, దుఃఖాన్నివ్వు, టెన్షన్ నివ్వు

భగవంతుడు : ఆగాగు........ ఇంత కష్టపడి అడిగే బదులు టూకీగా భార్యని ఇవ్వు అంటే సరిపోతుంది కదా!

---

భిక్షగాడు : ధర్మం చేయండమ్మా

నారాయణమ్మ: పనిమీద ఉన్నాను పోయిరా!

భిక్షగాడు : మీరంత బిజీగా ఉంటే నేనే అక్కడికి వస్తానమ్మా! పర్స్ ఎక్కడుందో చెప్పండి.





టీచర్ : దక్షిణాన్ని ఇంగ్లీషులో ఏమంటారు?

దత్తు : సౌత్ అంటారు.

టీచర్ : మరి ఉత్తరాన్ని ఏమంటారు చెప్పు?

దత్తు: పోస్టుకార్డు అంటారు సార్!

---

## నమ్మకం

కండక్టర్: నీ దగ్గర టికెట్టుకు చిల్లర లేదంటే నేను ఎలా నమ్ముతాను?

ప్రయాణికుడు: మీ ఆర్టీసీ నష్టాల్లో ఉందంటే మేము నమ్మడం లేదూ.

---

## రివర్స్

భార్య : ఎప్పుడూ మా అమ్మనే తిడతారేం?

భర్త: పోన్లే! మీ అత్తగారు మంచిది. మా అత్తగారు చెడ్డది.

---

## పదిమందికీ స్థానం

"నీకు తప్పించి నా మనస్సులో ఇంకెవరికీ చోటు లేదు" అని రాసున్న గ్రీటింగ్ కార్డ్స్ మీ షాపులో ఉన్నాయా?"

"ఉన్నాయండి"

"అయితే ఒక పది కార్డులు ఇవ్వండి"

---

## చెరపనుగాక..

టీచర్: బోర్డు చెరపరా అంటే అలా గుడ్లు మిటకరించి చూస్తావేరా?

గోపి: చెరపకురా చెడేవు అన్నారు కదండీ.

---

నిర్మాత : ఈవిడెవరు హీరోయిన్ అమ్మగారా

దర్శకుడు : ఛ ఛ ఈవిడే మన హీరోయిన్ మేకప్ ఇంకా వేసుకో లేదు అంతే!

---

నరేష్: నువ్వు భిక్షమెత్తడం ఆపేస్తే నెలకు వెయ్యి రూపాయిలిస్తాను.

భిక్షగాడు : నువ్వు నాతో అడుక్కో వడానికి వస్తే నెలకు రెండువేలు ఇస్తాను.

---

## వాయిదా

కృష్ణవేణి : ఆపరేషన్‌కు గంట పడుతుందని చెప్పి అరగంటలోపే తిరిగొచ్చేశారేంటి?

డాక్టర్ : ఏం లేదమ్మా! లోపలికి తీసుకెళ్లి అరగంట ఆపరేషన్ చేశాక గుర్తొచ్చింది మీ అబ్బాయిది రేపటి కేసు అని!



ప్రభాకర్ : కుక్క ఖరీదు ఎంతైనా కొంటాను. అయితే అది చాలా విశ్వాసం గలదై ఉండాలి.

సత్తిపండు: దీనికున్న విశ్వాసం మరే కుక్కకూ లేదండి. దీన్ని మూడుసార్లు అమ్మాను. తిరిగి మళ్ళీ నా దగ్గరకే వచ్చింది.

---

రత్న: ఉన్న ఒక్కగానొక్క కొడుకుని మిలట్రీలో జాయిన్ చేస్తానంటా రేమిటండి.

రామారావు: కనీసం వాడన్న పెళ్ళా నికి భయపడకుండా ధైర్యంగా బ్రతుకుతాడని

---

రాజు : సార్, సార్! మీ పర్సు ఏమయినా పోయిందా?

వెంకట్: లేదే!

రాజు : సరిగా చూసుకోండి సార్!

వెంకట్ : ఇదిగోనయ్యా జేబులోనే ఉంది.

రాజు: అమ్మయ్య అయితే ఓ వంద అప్పివ్వండి.



రాముడు: మీ ఆవిడ రోజూ నిన్ను తిడుతుంటే నీకు రోషం రావట్లేదా?

బుల్లెయ్య: ఎందుకురాదు.... రక్తం ఉడికిపోతుంది. కోపం తన్నుకొస్తుంది, పౌరుషంతో ఊగిపోతాను.

రాముడు : అప్పుడేమి చేస్తావేమిటి?

బుల్లెయ్య: ఆ కోపం తగ్గే వరకూ వీధిలో తిరుగుతూ ఉంటాను.

---

లక్ష్మి: అమ్మా! కొత్తగా ఓ వంట వాడిని ఏర్పాటుచెయ్యి!

రత్న కుమారి : ఏమండోయ్.... మిమ్మల్నే.... త్వరగా రండిలా! మనమ్మాయి పెళ్ళికి ఒప్పుకుందండి.

---

మొదటి పిచ్చివాడు : ఇరవై ఏళ్ళ క్రిందట పది అంతస్తుల పైనుంచి పడ్డాను తెలుసా?

రెండవ పిచ్చివాడు : మరి బ్రతికావా! సచ్చావా?

మొదటి పిచ్చివాడు : ఇరవై ఏళ్ళ క్రిందటి సంఘటన కదా. సరిగా గుర్తులేదు.







టీచర్: ఒరేయ్ జయంత! "నేనే ఒక ఫ్యాక్టరీకి మేనేజర్నైతే" అనే టాపిక్ మీద వ్యాసం రాయరా?

జయంత్: నేనెందుకు రాస్తాను. మా సెక్రటరీతో రాయిస్తాను సార్.

---

సుబ్రహ్మణ్యం : పూలకొట్లో పనిచేసే వాడిని తెచ్చి టపాసుల కొట్లో పెట్టు కోవడం తప్పయిందిరా?

నరసింహరావు : ఏం చేశాడేం?

సుబ్రహ్మణ్యం : ఆరగా, ఆరగా పూల మీద నీళ్ళు చల్లినట్లే టపాసుల మీద కూడా నీళ్లు చల్లుతున్నాడు.

---

దమయంతి : ఒరేయ్ రామూ! చెల్లెలికి ఇచ్చిన కేక్‌ను నువ్వు తినేస్తున్నావేమిటి?

రాము: అది కాదు మమ్మీ. చెల్లెలికి ఎలా తినాలో చూపిస్తున్నాను.

---

చరణ్ : ఓ చీమ నా వేలును కరిచింది.

కిషోర్ : ఏది చూపించు

చరణ్ : ఏదంటే ఎలా చెప్పగలను. అన్ని చీమలు ఒకేలా కనిపిస్తున్నాయి.



రామారావు : ఏంటి ఆఫీసంతా గందరగోళంగా ఉంది.

రజనీకాంత్ : మన ఆఫీసుపై టెర్ర రిస్టులు దాడిచేసి మన బాస్‌ను కిడ్నాప్ చేశారు. పదికోట్లు ఇస్తేగానీ వదలిపెట్టరంట. లేదంటే పెట్రోల్ పోసి కాల్చేస్తారంటే అందుకే ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్ళి వసూలు చేస్తున్నా

రామారావు: ఒక్కొక్కరు ఎంత వేసు కుంటున్నారు?

రజనీ కాంత్: ఒక్కో లీటరు చొప్పున వసూలు చేస్తున్నాం.

---

వెంకట్: ఏమిటి? ఇల్లు మారినా మీ ఇంటి నెంబరు మారలేదా? ఏం చేశావేంటి?

భూషణం : గేటుకున్న నంబరు ప్లేటు మా ఓనరుకి తెలియకుండా ఎత్తు కొచ్చాను.

---

అవినాష్: ఒరేయ్! వచ్చే శుక్రవారం శేషసాయి కళ్యాణ మండపంలో నా పెళ్ళి. నువ్వ తప్పకుండా రావాలి.

రాము : సారీరా! ఈ సారికి కుదరదు మరోసారి వస్తాలే.



**శ్రీనివాస్:** నాన్నా నేను ఈ రోజు మీ పేరు నిలబెట్టాను.

**తండ్రి :** కొంపదీసి క్లాస్ ఫస్ట్ వచ్చావా?

**శ్రీనివాస్:** అబ్బే లేదు నాన్నా మీ నేమ్ ప్లేట్ క్రిందపడితే తీసిపెట్టాను.

---

**లలిత :** మామూలుగా అయితే మీరు పదిరోజుల్లోనే స్వెటర్ అల్లేస్తారు. ఈసారి ఇంత ఆలస్యమైపోయిందేమిటి?

**జ్యోతి:** ఏం చెయ్యను చెప్పు? ఐదారు రోజులుగా నేను ఆఫీసుకు వెళ్ళడమే కుదరడం లేదు.

---

**ధర్మారావు :** మనం ఇలా పార్కులో కబుర్లు చెబుతూ ఈ చిప్స్ తింటుంటే నీకు ఏమనిపిస్తుంది రాధ?

**రాధ :** నువ్వే ఎక్కువ చిప్స్ తిన్నావని పిస్తుంది.

---

**డాక్టర్ :** సారీ! మీ భార్య ఒక్కరోజు కంటే ఎక్కువ బ్రతకదు.

**నారాయణ :** పరవాలేదు డాక్టర్! ఇన్ని రోజులు ఓర్చుకున్నాను. ఈ ఒక్క రోజు ఓర్చుకోలేనా?

---



**టీచర్ :** లలిత సంగీతం ఎవరికి ఇష్టమో చేతులెత్తండి. ఏరా దత్తూ అందరూ చేతులెత్తారు. నీకు ఇష్టం లేదా ఏంటి?

**దత్తు :** నాకు లలిత కంటే రాధ సంగీతం ఎక్కువ ఇష్టమండి.

---

**టీచర్ :**ఒరే దత్తూ భూమి గుండ్రంగా ఉందని ఎలా చెప్పగలవ్?

**దత్తు :** నేనెప్పుడూ చెప్పలేదు టీచర్!

---

**గోపమ్మ :** బాబూ! ఇన్నాళ్ళు నా కూతురు సుబ్బలక్ష్మిని ఎంతో గారాబంగా పెంచి నీ చేతుల్లో పెడు తున్నాను. అమ్మాయిని బాగా చూసుకో, వట్టి పిచ్చిది, ఏమీ తెలియదు.

**రంగారావు :** మీరేం బాధపడకండి అత్తయ్యగారూ మా ఊళ్ళో పిచ్చాసు పత్రి ఉందిలెండి.

---

**రమ్య :** అరేయ్ స్వామీ! నీ పుట్టిన రోజుకి వచ్చిన మంచి గిఫ్ట్ ఏది?

**స్వామి :** పియానో! అది వాయించ కుండా ఉంటే రోజుకి పది రూపా యలు ఇస్తానంది మా నాయనమ్మ







**రాఘవయ్య :** ఏం చదువుకున్నావు మనవడా?

**రాజు :** బి.ఏ. తాతయ్యా

**రాఘవయ్య :** చదువుకుందే రెండు అక్షరాలు. అవి కూడా వెనుకా ముందు చదువుకున్నావు ఏం చదువులో? ఏమిటో?

---

**జడ్జి :** కారుని ఎందుకు దొంగి లించావు?

**దొంగ :** దొంగిలించలేదండి. కారు స్మశానం దగ్గర కనిపిస్తే దాని యజమాని చనిపోయాడు కాబోలు అని తీసుకువెళ్ళానండి.

---

**ట్రాఫిక్ పోలీస్ :** నీకసలు కారు డ్రైవింగ్ వచ్చా?

**నరేంద్ర :** లేదు. ఇప్పుడే నేర్చు కొంటున్నాను

**ట్రాఫిక్ పోలీస్:** మరి నేర్పించే వ్యక్తి ఏడి.

**నరేంద్ర:** ఇది కరస్పాండెంట్ కోర్సండి

---

**సుబ్బలక్ష్మి:** మీ దత్తు స్కూల్లో ఫ్యాన్సీ డ్రస్ పోటీలో పాల్గొన్నాడు కదా! ఎంత ఖర్చయింది.

**కోమలి:** ఏమీ ఖర్చు కాలేదు అక్కా! మా వాడు వేసింది యోగివేమన వేషం!

---



**టీచర్ :** రాజేష్ 55 సంఖ్య రాయి

**రాజేష్:** ఎలా రాయాలి టీచర్.

**టీచర్:** అరే. ఎలా రాయడమేమిటి? వేరీ సింపుల్ 5 అంకె ప్రక్కన మరో 5 అంకెను పెట్టడమే

**రాజేష్:** ఏ ప్రక్క పెట్టాలి టీచర్?

---

**గాయిత్రి:** ఏరా రవీ! కళ్ళు కనిపించడం లేదా! కాలు తొక్కుతున్నావ్?

**రవి :** ఎవరి కళ్ళకా?

**గాయిత్రి:** నీకేరా?

**రవి:** నా కళ్ళు నాకెలా కనిపిస్తాయి?

---

**సురేష్:** పెళ్ళిలో వధూవరులిద్దరూ ఒకరి చేతులు ఒకరు పట్టుకొని నడుస్తారెందుకూ?

**శ్రీనివాస్ :** వస్తాదులు కూడా బరిలోకి దిగే ముందు అలాగే కరచాలనం చేసుకుంటారు.

---

**జాహ్నవి:** అమ్మా! మన పక్కింటివాళ్ళు బీదవాళ్ళా?

**రమ్య :** ఏం! అలా ఎందుకను కున్నావ్?

**జాహ్నవి :** ఏం లేదు! వాళ్ళ పాప యాభై పైసలు బిళ్ళ మింగితేనే అంత కంగారు పడిపోతేనూ!



**రాము:** ఒరేయ్ జయంత!
మీ స్కూల్లో నీ జ్ఞాపకశక్తికి మెచ్చి ఇచ్చిన బహుమతి ఏది?

**జయంత్:** ఎక్కడ పెట్టానో మరచి పోయారా? దానినే వెదుకుతున్నాను.

---

**ఇన్సూరెన్స్ ఆఫీసర్:** మన్నించాలి, మీ భర్త చేసింది జీవిత భీమా కాదు. అగ్ని ప్రమాదానికి సంబంధించినది. అందుచేత మీ ధరఖాస్తు చెల్లదు.

**ప్రభావతి:** ఎందుకు చెల్లదు? ఆయనను దహనం చేసింది అగ్నిలోనే కదా?

---

**టీచర్:** రంజిత్ 18వ శతాబ్దంలోని ప్రజల గురించి నీకేం తెలుసు చెప్పు?

**రంజిత్:** 18వ శతాబ్దంలోని ప్రజలెవ్వరూ ఇప్పుడు లేరు టీచర్. అందరూ చనిపోయారు.

---

**వీరేశ్వరరావు:** ఏమండీ ఇక్కడ నాగార్జునా హాస్పటల్‌కెలా వెళ్లాలండి?

**రాంబాబు:** ఏదో ఒక రోగంతో వెళ్లాలండి.

---



**దత్తు:** నాన్నా! చాక్లెట్ కొనుక్కుంటా డబ్బులివ్వవా?

**వెంకట్రావ్:** ఒరేయ్! మనం ప్రతి రూపాయినీ దాచుకోవాలి తెలుసా?

**దత్తు:** సరే నాన్నా! అయితే రెండు రూపాయిలివ్వు!

---

**భార్య:** ఏమండీ! మీ పుట్టిన రోజుకదా అని కేక్ తయారు చేస్తే మన టామీ తినేసిందండీ!

**భర్త:** పోన్లే బాధపడకు. మరో కుక్క పిల్లను పెంచుకుందాంలే!

---

**బాలకృష్ణ:** బాకీ కోసం ఆ మురళీ గాడికి ఎన్నిసార్లు కాల్‌చేసినా సెల్ లిఫ్ట్ చేయట్లేదు?

**బ్రహ్మం:** అయితే నీ సెల్ ఇటివ్వు! నేను కాల్ చేస్తే గుర్తు పట్టలేడుగా?

---

**వెంకట్:** ఈ నక్లెస్ ఎంతండి?
**షాపువాడు:** ఇరవైవేల రూపాయలు
**వెంకట్:** బాబోయ్! సరే ఈ నక్లెస్ ఎంత?
**షాపువాడు:** రెండు బాబోయ్‌లు

# నవ్వులను పండించే కర్షకుడు కాట్రగడ్డ

- పి.ఎం.ఎస్. ప్రసాద్
జర్నలిస్ట్
పామర్రు, కృష్ణాజిల్లా.

నవ్వితే భోగం
నవ్విస్తే యోగం
నవ్వకపోతే రోగం

అనే ఆర్యోక్తికి దర్పణం పట్టే విధంగా ఆనందాన్ని పంచే ఆరోగ్యవంతమైన హాస్యగుళికలను అందించిన కాట్రగడ్డ వెంకట్రావుని నిజంగా నేటితరం హాస్యబ్రహ్మగా ప్రకటించవచ్చు. హృదయాంతరాలలోంచి వారి జోక్స్ గిలిగింతలు పెడుతున్నాయి.

షడ్రసోపేతమైన భోజనం ఆరగించిన తృప్తిని కాట్రగడ్డ హాస్య రసదీపిక "నవ్వుల పందిరి" చదివితే కల్గిస్తోందని చెప్పటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

రచయితగా కూడా కొద్దిపాటి సాహిత్య ప్రపంచంలో అవగాహన కల్గిన వెంకట్రావు కామెడీ రచయితగా రాణించాలని వారి జోక్స్ చదివిన వారి పొట్ట చెక్కలు కావాలని ఆకాంక్షిస్తూ......

వారి కలం నుండి ఇంకా నవ్వులు పుట్టాలని ఆశిస్తూ....



# 'నందన' నవ్వులు కురిపించండి

కాట్రగడ్డ వెంకట్రావు

సహృదయులయిన పాఠకులందరికీ హాస్యాభివందనాలు.....

'నవ్వుల పందిరి'.... ఇది నాకో అద్భుత సంఘటన.... మరుపురాని సన్నివేశం... అనుకోని వరం.... ఇంకా నాకు ఆశ్చర్యమే మరి!

దాదాపు ముప్పై ఏళ్ళుగా 'ఇల్లు ఇల్లాలు' స్వాతి, ఆంధ్రభూమి, జ్యోతి, ప్రభ, ఈనాడు, సాక్షి ఇలా ఒకటేమిటి జోకులు ప్రచురించే అన్ని పత్రికలకు జోక్స్ రాసి పంపుతూ, అచ్చులో వాటిని చూసుకుంటూ వున్నాను. అయితే వీటన్నిటిని ఇలా పుస్తక రూపంలో తేవాలన్న ఆలోచన ఏనాడూ లేదు. అందుకే పబ్లిష్ అయిన వాటిని కనీసం భద్రపరచుకోనైనా లేదు. అడిగినవారికి అడిగినట్లు ఇచ్చేసాను.

చదివిన వాళ్ళు బాగున్నాయంటే విని ఊరుకున్నాను తప్ప, పెద్దగా పొంగిపోనూ లేదు. కొద్దిమందికైనా కొద్దిసేపయినా నవ్వుకునేలా వున్నాయని తెలిసి ఈ వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నా...

చాలా ఏళ్ళుగా నా కృషిని గమనించి ప్రోత్సహిస్తున్న ఆత్మీయ మిత్రులు కవి రచయిత, జర్నలిస్ట్, వసుధ బసవేశ్వరరావు గారు మాత్రం "మీ జోకులు పుస్తకంగా తేవాలి" అని కోరుతుండటంతో ఆ దిశగా ఆలోచించి సేకరించడం మొదలుపెట్టాను. బాగున్న వాటిని ఎంపికచేసి ఆయనే వాటికి ఒక రూపు తెచ్చిన వసుధ గారికి కృతజ్ఞతలు. కాగా, ప్రచురణకు అనుమతించిన "సాహితీ మిత్రులు, కైకలూరు" సంస్థ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి బాలకృష్ణారావు గారికి మరియు చింతపల్లి వెంకటనారాయణ, కంతేటి భోజరంగరాజు, మోరు వెంకటేశ్వరరావు, వి.వి.యల్. సత్యనారాయణ, యమ్.యస్.యస్. రాజు తదితర మిత్ర బృందానికి సర్వదా కృతజ్ఞుణ్ణి. అందంగా ముద్రించిన అన్నపూర్ణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, కైకలూరు వారికి ధన్యవాదాలు....

ఈ నవ్వుల పందిరికి నాలుగు మాటలు నా మీద అభిమానంతో రాసి ఆశీర్వదించిన ఉయ్యూరు సరసభారతి అధ్యక్షులు గబ్బిట దుర్గా ప్రసాద్ గార్కి పామర్రులో జర్నలిస్ట్ మిత్రులు పి.ఎం.ఎస్. ప్రసాద్ గార్కి మరియు ఆచార్య శ్రీవత్స గారికి నా కృతజ్ఞతలు. విశాల సాహితీ ప్రపంచానికి నన్ను పరిచయం చేసిన కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డా. జి.వి. పూర్ణచంద్‌లకు, వారి కార్యవర్గానికి కృతజ్ఞతలు.

'నందన' నామ సంవత్సరం నవ్వులనామ సంవత్సరం కావాలని ఆశిస్తూ 'నవ్వుల పందిరి'లో ఒక్కో జోకును, ఒక్కోరోజు చదువుకొని రోజంతా ఆనందంగా వుండాలని కోరుకుంటూ.....

హాహాహాహాహా

పామర్రు
12-3-2012

- కాట్రగడ్డ

*ప్రియ మిత్రులు - నిరాడంబరజీవి - వినయశీలివైన 'కాట్రగడ్డ వెంకటరావు' నీవు చేస్తున్న సాహిత్య కృషిని అభినందిస్తూ అందిస్తున్న -*

## అక్షర సుమములు

\- శ్రీ వాగ్దేవీ సిరి మీ
భావాంబర వీధిలోన పర్వులు వెట్టన్
శ్రీవత్సలాంఛనుడెపుడు
మీ విద్యాగంధ మప్రమేయము సేయున్

\- 'కాట్రగడ్డా'న్వయాబ్ధిలో క్రాలుకొన్న
కముదబంధుడ! 'కరణాల' గోత్రమందు
పెరుగు వెంకటరావాఖ్య! ప్రేమ మీర
వినయశీలివై వరలుము విశ్వమందు !

\- శాంతమూర్తివైతి సర్వజనాళికి
సత్యధర్మనిరతి - జరుపువాడ !
వినయ మతిశయిల్ల - విధి నిర్వహణమున
సాటిలేని మనిషి! మేటి గుణుడ!

\- ప్రేమ మధురసంబు ప్రియమార పంచుచు
వితరణ గుణమరయు విమలమతివి!
తెలుగుభాషలోన తియ్యదనము జూపు
రచన సల్పుమయ్య! లలితవిదుడ!

\- పరులమేలును నిరతము పడయువాడ !
మంచిమనసున్న మనిషివై మాన్పువాడ !
సాహితీ రచనలు సల్పు సహృదయుండ !
అక్షర సుమమ్ములను గొను మంచితముగ !

-: స్వస్తి :-

**ఆచార్య శ్రీవత్స**
తెనుగు భారతి సాహిత్య పరిషత్
అన్నవరం



## మనసారా నవ్వించే టాబ్లెట్లు

- వసుధ
కవి-రచయిత-జర్నలిస్ట్
గుడివాడ - **521 301**
సెల్ : **9490832787**

తెలుగువారికి ఘనమైన గత చరిత్ర వైభవం ఉన్నప్పటికీ వారికి హాస్య ప్రియత్నం కొంచెం తక్కువన్న అపప్రధ కూడా చాలాకాలంగా వుంది.

ఎంతమంచి జోక్ వినిపించినా తొందరపడి నవ్వకపోవడం అనేది వారికి పుట్టుకతో వచ్చిన విద్య. బహుశా నవ్వు నాలుగు విధాల చేటన్న పూర్వికుల మాటకు కట్టుబడి వుండిపోవడం వల్లనేమో!

అయితే ఆధునికులు మాత్రం "నవ్వు ఎన్నో విధాల గ్రేటు' అన్న సత్యాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ అందరినీ నవ్వించే ప్రయత్నం చేస్తున్నారు. సినిమాలు, కథలు కార్టూన్లు జోకులు, స్కిట్స్ వీటి ద్వారా జోకులు పంచుతూ, ఇంకా లాఫింగ్ క్లబ్‌లు, నవ్వుల పొదరిల్లు వంటివి ఏర్పాటు చేస్తూ నవ్వుల ప్రాముఖ్యతని, నవ్వడం వల్ల వచ్చే లాభాలను నూరిపోస్తున్నారు. నవ్వడం వల్ల ముఖ సౌందర్యం పెరగడమే కాక ముఖంలోని ఎక్కువ కండరాలకు చక్కని వ్యాయామం లభించి తద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందని అందువల్ల మనిషి నిత్యం నవ్వుతూ వుండడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని అనేకమంది లాఫింగ్ సైంటిస్టులు సూచిస్తున్నారు. తమ హాస్య రచనల ద్వారా వారిలో ఒకరు నా మంచిమిత్రుడు ఈ కాట్రగడ్డ వెంకట్రావ్. కృష్ణాజిల్లా, పామర్రు వాసి అలనాటి హాస్యనటులు రమణారెడ్డి, రేలంగి వంటివారి తరహాలో సీరియస్‌గా వుంటూనే గిలిగింతలు పెట్టే నవ్వులు పంచినట్లుగానే వెంకట్రావు గారు సీరియస్‌గా కనిపిస్తూనే పుంఖాను పుంఖాలుగా నవ్వులు కురిపిస్తున్నారు. తమ కలం ద్వారా గత మూడు దశాబ్దాలుగా ఆయన పండించిన జోకులు ఎన్నో పత్రికలకు వన్నె తెచ్చాయి. ఎంతోమందిని "నిద్రలోను పక పక మని నవ్వించాయి".

తాజాదనం, నిత్య నూతనత్వం కల్గివుంటూ ఆరోగ్యకరమైన హాస్యం అందించే ఈ 'నవ్వుల పందిరి'లోని జోకులని రోజుకో మూడు చొప్పున రెండు నెలల పాటు రోజూ టాబ్లెట్స్‌గా తీసుకొంటే క్రమంగా నవ్వే స్వభావం అలవడుతుందంటున్నారాయన. అయితే భోంచేస్తూ మాత్రం చదవకండి, పొలమారుతుందంటున్నారు ఈ నవ్వుల వైద్యుడు వెంకట్రావు.

పకపకమంటూ ఇక మనసారా నవ్వుంకోండే......

హిహిహిహిహి

3-2-2012
గుడివాడ

\- వసుధ

# ఆ 'నందన' వనం చెయ్యాలని......

చింతపల్లి వెంకట నారాయణ
ప్రధాన కార్యదర్శి
సాహితీ మిత్రులు, కైకలూరు

మిత్రులారా!

కైకలూరు సాహితీ మిత్రులు సంస్థ తన పదహారేళ్ళ ప్రస్థానంలో ఎన్నో గ్రంథాల్ని ముద్రిస్తూ వస్తోంది. వివిధ ప్రక్రియలోని తెలుగు కవిత్వం, దేశభక్తి గీతాలు పద్యసౌరభాలను అందిస్తూ వచ్చింది. వివిధ సాహితీ ప్రక్రియలను ప్రోత్సహించింది. ఆ క్రమంలో ఈ 'నందన' నామ సంవత్సర ఉగాది సందర్భంగా అంతా "ఆనంద మయం" కావాలని ఆకాంక్షిస్తూ, ఇంటింటా నవ్వుల కాంతులు వెల్లివిరియాలని భావిస్తూ ఈ ఏడాది "నవ్వుల పందిరి' అన్న పేరుతో మిత్రులు కాట్రగడ్డ వెంకట్రావు అందిస్తున్న జోకులను సంపుటిగా మీకందిస్తున్నాం.

వెంకట్రావు గారు దాదాపు మూడు దశాబ్దాలుగా హాస్యరసాన్ని జోకుల ద్వారా ఒలకపోస్తున్నారు. ఎన్నో దిన వార మాస పత్రికలు ఈ జోకులను ప్రచురించాయి. అన్నీ పాఠకులను తనివితీరా నవ్వించినవే. వెంకట్రావు జోకుల రచయితే కాదు. సైలంట్ వర్కర్, మంచి కార్యకర్త, ప్రచారం కోరుకోని నిత్యశ్రామికుడు. పనిచేసుకుంటూ పోవడం తప్ప ప్రచారాన్ని ఆశించని నిరాడంబరుడు. 'కళాబంధు' అని ఘనంగా పేర్కొనలేకపోయినా కళాకారుల, రచయితలందరికీ ఇష్టుడు. అందరి అభివృద్ధికి సహకరించేవాడు. తన జోకులను పుస్తకంగా తేవాలన్న ఆలోచన ఏనాడూ లేనివాడు. మంచి ప్రవర్తన, నీతి నిజాయితీ అన్నింటికి మించి అంకితభావం మెండుగా గల మంచి కార్యకర్త వెంకట్రావు.

మూడు దశాబ్దాల ఆయన నవ్వుల సృష్టికి గుర్తుగా ఈ "నవ్వుల పందిరి"ని అందిస్తున్నాం. ఈ పుస్తకాన్ని ఈ ఏడాది సాహితీ మిత్రుల ప్రచురణగా తెచ్చేందుకు అనుమతించినందుకు వెంకట్రావు గార్కి కృతజ్ఞతలు తెల్పుతూ రాబోయే రోజుల్లో కవిత్వంతోపాటు అన్ని రకాల ప్రక్రియలలోనూ గ్రంథం వెలువరించేందుకు ప్రయత్నం చేస్తామని మనవి చేస్తూ.......

ఉగాది శుభాకాంక్షలతో

చింతపల్లి వెంకటనారాయణ

ముగ్ధుణ్ణి అయ్యాను. 'సరస భారతి'ని ఏర్పరచిన నాటి నుండి, మేం నిర్వహించిన కార్యక్రమాలన్నింటికి హాజరై తన మనసులోని మాటను, కలం గొంతుక ద్వారా వినిపిస్తున్నాడు. మా ఇంటికి రాకపోకలు వున్నాయి. మా ఇంట్లో మనిషి అనిపించుకొన్నాడు.

వెంకట్రావులో హ్యూమనిజం నిండావుంది. ఇప్పుడు "హ్యూమరసాన్ని" పండించాడు. హాస్యం వండి, వడ్డించడం కష్టమే. కష్టమైనదాన్ని అతి ఇష్టంగా చేసి అందర్నిమెప్పించాడు. నవ్వుల పువ్వులు పండించాడు. సున్నితమైన సన్నివేశాల్ని ఎన్నుకొని, మనసునిండా హాయినింపాడు. అతన్ని చూస్తే ఇంత హాస్యం వున్నవాడు అనిపించడు. ముఖంలో ఎక్కడా ఆ భావం గోచరం కాదు. కాని కలం పట్టుకుంటే నవ్వుల నదిలో పువ్వుల నావ అవుతుంది. గిలిగింతలు పెట్టి, కితకితలను పెట్టే చాతుర్యం వున్నవాడు. ఎన్నో ఏళ్ళుగా తాను చేసిన హాస్యపు తునకల్ని ఏరి, కైకలూరు సాహితీమిత్రుల ఆధ్వర్యంలో పుస్తకరూపంగా తెచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఇలా చేయమని నాకు కనిపించినపుడల్లా చెప్తూనే వున్నాను. ఇన్నాళ్ళకి అతని కలనెర వేరింది. నవ్వుల పరిమళం మనందరికి పంచుతున్నవేళ అతన్ని మనసారా అభినందిస్తున్నాను. మరింత హాస్యం ఒలికించాలని ఆశిస్తూ, ఆశీర్వదిస్తున్నాను.

– గబ్బిట దుర్గాప్రసాద్